విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
24-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 112

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## తెలంగాణకు స్పష్టమైన విజన్

# తెలంగాణ రైజింగ్

**అన్ని శాఖలకు సంబంధించి పాలసీ**

- క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి
- అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు.

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.

2లో

# కెసిఆర్ ధోరణి మార్చుకో



- తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు
- అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం,ప్రభాత సూర్య :** ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ..

తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు.

2లో

# కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

- అర్థరాత్రి వరకు మీటింగ్‌లు..సమీక్షలు
- సిఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం
- అందుకే సచివాలయానికి రావడం లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్ లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్ళుగా రాజకీయాల్లో

2లో



## గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు


ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీ నియామకంపై డెన్మార్క్ ఆగ్రహం

2లో

## అందరిలోనూ క్వాంటమ్ టెక్నాలజీపై ఆలోచన

ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ

టెక్ విద్యార్థులతో క్వాంటమ్ టాక్'



మిగతా 2లో



## న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

మద్యం తాగా డ్రైవింగ్ చేస్తే పదివేల జరిమానా

అధికారులతో సమీక్షించిన కమిషనర్ సజ్జనార్

# కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం



- సిఎం సహా మంత్రులకు జీరో నాలెడ్జ్
- ఉత్తమ్ కుమార్ రెడ్డికి అసలు విషయమే తెలియదు
- నల్లగొండ పర్యటనలో కెటిఆర్ విమర్శలు

**నల్లగొండ,ప్రభాత సూర్య :** కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల అజ్ఞానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నల్లగొండ జిల్లా వేదికగా సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి నదీ జలాల అంశంపై ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీళ్లపై కనీస అవగాహన లేదని విమర్శించారు.

2లో

# వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు

**శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

- దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్ద పీట
- తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం
- చివరి ఏడు రోజుల్లో సర్వ దర్శనం
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

**తిరుమల,ప్రభాత సూర్య :** తిరుమల శ్రీవారి ఆలయంలో 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు,



## ఉప్పల్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

వెల్డింగ్ చేస్తుండగా చెలరేగిన మంటలు

కాలిబూడిదైన కర్మాగారం

హైదరాబాద్,డిసెంబర్23(ఆర్ఎన్ఎ): ఉప్పల్‌లో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది.

## మాట తూలిన నటుడు శివాజీ

విమర్శలు రావడంతో క్షమాపణలు

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** స్త్రీల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు దుమారం చెలరేగడంతో క్షమాపణలు చెప్పారు. మంచి మాటలు చెప్పే ఉద్దేశంలో రెండు అసభ్య పదాలు దొర్లాయని, వాటి వల్ల ఎవరి



2లో

## 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

యాప్ పనితీరు పట్ల రైతులు సంతృప్తి

రెండురోజుల్లో యాప్ ద్వారా 60,510 బస్తాలు కొనుగోలు

త్వరలో అన్ని జిల్లాలలో అమలుకు సన్నాహాలు

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా

2లో

## పవన్ ఎవరిని బెదరించలనుకుంటున్నారు?

మెడికల్ కాలేజీల దోపిడీ కనిపించడం లేదా

మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు,ప్రభాత సూర్య :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



# గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

**వాషింగ్టన్, ప్రభాత సూర్య :** డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్ స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతిఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ ద్వీపం కొనుగోలుకు ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల మరోసారి స్పష్టంచేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.

# మాట తూలిన నటుడు శివాజీ

మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. హీరోయిన్‌ల అందం వాళ్లు వేసుకునే డ్రెస్‌లోనే ఉంటుందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదిక వీడియో విడుదల చేశారు. ఇటీవల పలువురు హీరోయిన్స్ ఇబ్బంది పడిన సందర్భాన్ని ఉద్దేశిస్తూ 'దండోరా' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడాను. నాలుగు మంచి మాటలు చెబుతూనే రెండు అసభ్య పదాలను ఉపయోగించా. వాటి వల్ల ఎవరికైనా మనోభావాలు దెబ్బ తింటాయి. నేను మాట్లాడింది అమ్మాయిలందరినీ ఉద్దేశించి కాదు. 'బయటకు వెళ్లినప్పుడు మంచి దుస్తులు వేసుకుని ఉంటే మీకు ఈ ఇబ్బంది ఉండేది కాదేమోనమ్మా' అనే ఉద్దేశం తప్ప, ఎవరినీ అవమాన పరచాలని కాదు. ఏదైనా రెండు అసభ్య పదాలు దొర్లాయి. అందుకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నా. స్త్రీ అంటే శక్తి. నేను అమ్మవారిగా భావిస్తా. ప్రస్తుత సమాజంలో మహిళను తక్కువగా చూస్తున్నారు. అటువంటి అవకాశం ఇవ్వవద్దని చెప్పే ఉద్దేశంతో ఊరి భాష మాట్లాడా. ఆ పదాలు దొర్లకుండా ఉంటే బాగుండేది. ఒకటి మాత్రం చెబుతున్నా, మంచి చెప్పాలనే ఉద్దేశం తప్ప, ఇందులో ఎవరినీ అవమానపరచాలని, కించపరచాలని ఉద్దేశం నాకు లేదు. ఇండస్ట్రీలో మహిళల మనోభావాలు దెబ్బతిని ఉంటే మీ అందరికీ మరోసారి క్షమాపణలు అంటూ ఎక్స్‌వేదికగా నటుడు శివాజీ తెలిపారు.

# ఉప్పల్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

లిమ్రా ఫర్నీచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఏర్పడిన స్పార్క్ ఫోమ్‌ను తాకడంతో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. వర్క్‌షాప్‌లో ఫర్నీచర్ తయారీకి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వెలువడిన స్పార్క్ ఫోమ్ కలపను తాకడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫర్నీచర్ వర్క్‌షాప్‌లో అధికంగా ఉండే ఫోమ్, ప్లైవుడ్, కెమికల్ కోటింగ్ పదార్థాలతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాద తీవ్రతతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్లలో నివసించే ప్రజలు ప్రాణ భయంతో భయటకు పరుగులు తీశారు. పొగ ఎక్కువగా వ్యాపించడంతో శ్వాస తీసుకోవడంలో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. కొందరు పిల్లలు, వృద్ధులు భయంతో అరుస్తూ బయటకు రావడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు ఇతర భవనాలకు వ్యాపించకుండా నియంత్రించారు. కొంతసేపటి తర్వాత మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో లిమ్రా ఫర్నీచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌కు భారీగా నష్టం జరిగింది. అయితే, నష్టం విలువ ఎంత అన్నది అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. ÷రిద్ది రోజుల్లోనే షాప్ ఓపెనింగ్ చేయాలనుకున్నామని.. అంతలోనే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించే విషయం.

# వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు

శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రం చేశారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టీటీడీ చేసిన ఏర్పాట్ల గురించి ఈవో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం పగడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

హైదరాబాద్,డిసెంబర్23(ఆర్ఎన్ఎ):నూతన సంవత్సరం సందర్భంగా భాగ్యనగరం లో పలు ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, న్యూ ఇయర్ బందోబస్తుపై టీజీఐసీసీసీలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నగరంలోని హాట్ స్పాట్లు, నేరప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనిఖీల కోసం 7 ఎ÷-లాటూన్ల అదనపు పోలీస్ బలగాలు మోహరిస్తున్నట్లు వివరించారు సీపీ సజ్జనార్. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, వీలింగ్, రేసింగ్‌లపై జీరో టాలరెన్స్ ఉంటుందని స్పష్టం చేశారు.

# కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా..? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడబోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో 15,774 జీవోలు అంటే 82 శాతం జీవోలను దాచిపెట్టి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లని హరీశ్‌రావు నిలదీశారు. 'రేవంత్ రెడ్డి ఇదేనా మీరు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నించారు.

# తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం



ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు 'నేను ప్రిపేరయ్యి రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తా' అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రి గురించి చెబుతూ 'వాటర్‌లో నీళ్లు' అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వాళ్లు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హూంకరిస్తున్నారని, అబద్దాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వారికి ప్రజలపట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ గర్జిస్తుంటే, దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తిచేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. డీపీఆర్ (ఆఖఖీ) పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగానికి కృష్ణా జలాల్లో న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. సాగునీటి అంశంపై కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం తడబడుతోందని, ప్రజల దృష్టిని మళ్లించడానికి బెదిరింపులకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

# కెసిఆర్ ధోరణి మార్చుకో

ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు.

# పవన్ ఎవరిని బెదరించలనుకుంటున్నారు?

పవన్ కల్యాణ్ రాజకీయ ప్రవర్తనపై వ్యంగ్యంగా స్పందిస్తూ, ఆయనది ఓపెనింగ్‌లో ఓవర్ యాక్షన్, ఇంటర్వెల్‌లో డల్, చివరిలో కన్ఫ్యూజన్ అంటూ విమర్శించారు. పవన్ కల్యాణ్‌లో ఎవరినో బెదిరించాలనే భావన కనిపిస్తోందని అంబటి ఆరోపించారు. పవన్‌ను ఎవరైనా విమర్శించారా? లేక వైసీపీపై ఎందుకు దూషణలు చేస్తున్నారని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చి వారి జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు అంబటి. ఈ అంశాన్ని ప్రజలకు తెలియజేయడానికి వైసీపీ కోటి సంతకాలు సేకరించిందని తెలిపారు. మెడికల్ కాలేజీల స్కాంలో బాగస్వామ్యం ఉంటే జైలుకు పంపుతామని వైఎస్ జగన్ ఇప్పటికే స్పష్టం చేశారని అంబటి గుర్తు చేశారు. ఈ స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారా? అని అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబుతో పదిహేను ఏళ్లు కలిసి ఉంటామని పవన్ కల్యాణ్ చెప్పడాన్ని అంబటి తప్పుబట్టారు. ప్రపంచంలో ఇంతకాలం ఒప్పందాలు రాసుకునే రాజకీయ పార్టీలు ఉండవని వ్యాఖ్యానించారు అంబటి రాంబాబు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా ఆగలేదని, అందులో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వాటాలు వస్తున్నాయంటూ సంచలన ఆరోపణలు చేశారు.

# 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

(మొదటి పేజీ తరువాయి)



గత రెండ్రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని మంత్రి తుమ్మలనాగేశ్వర రావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ రోజు రైతునేస్తం కార్యక్రమంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్ కు గాను రాష్టానికి ఇప్పటికే 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# విద్యార్థులు విద్యతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయాలి ...






**విద్యా కాషాయకరనకు వ్యతిరేకంగా పోరాడాలి..**

**విద్యారంగానికి బడ్జెట్లో నిధులు పెంచాలి...**

**సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలి ..**

**ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కే.రాజయ్య పిలుపు..**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 23 :** మంగళవారం పటాన్చెరు శ్రామిక భవన్లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పటాన్చెరు డివిజన్ మహాసభ జరిగింది, ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు సమాజాన్ని పూర్తిగా అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా విద్య కాశీయా కరణకు వ్యతిరేకంగా, విద్యారంగా సమస్యలపై నిరంతరం పోరాడాలని, పోరాడితేనే సౌకర్యాలు వస్తాయని ఆయన అన్నారు. విద్యార్థులు తమ పుస్తకాలతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయకపోతే భవిష్యత్తు గురించి ఏమాత్రం తెలియదని ఆయన అన్నారు. సమాజంలో ఉన్న స్థితిగతులు అన్ని అధ్యయనం చేయాలని కోరారు. నిరుద్యోగం ఎందుకు పెరుగుతున్నది, పేదరికం ఎందుకు పెరుగుతున్నది, అవినీతి ఎందుకు వస్తున్నది, రైతంగ సమస్యలు, సంక్షోభాలు, వీటి అన్నిటిపై నిరంతరం అధ్యయనం చేసి తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ఆయన అన్నారు. సమాజాన్ని అధ్యయనం చేయకపోతే చదువుతూన్న చదువుకు అర్థం ఉండదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యను పూర్తిగా కాశీయా కరణ చేస్తుందని ఆయన అన్నారు, విద్యార్థుల మనసుల్లో హిందూ, ముస్లిం మతాల ప్రాతిపదికన చీలికలు తెస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, మత రాజకీయాలతో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన అన్నారు, మత రాజ్యాలు ఉన్నచోట నిరంతరం ఉగ్రవాదం, పేదరికం ఉంటుందని ఆయన అన్నారు. మతం వ్యక్తిగ తమని అన్నారు, విద్యారంగంలో అనేక ఆశాస్త్రి భావాలు ఉన్నాయని ఆయన అన్నారు, శాస్త్రీయమైన భావాలను విద్య రంగ%శీ% లో జోడించాలని ఆయన అన్నారు. విద్యారంగానికి రోజురోజుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు తగ్గిస్తున్నాయని ఆయన అన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ నిధులు పెరగాలని అన్నారు, కానీ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన అన్నారు, కాళీ పోస్టులు, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ సమస్యలు, ఫర్నిచర్, సొంత బిల్డింగులు, మంచినీళ్లు, ప్రయోగశాలలు ,ఆట వస్తువులు, స్కాలర్షిప్ప సమస్యలతోని విద్యార్థులు నిత్యం యుద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు, సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటం తప్ప వేరే మార్గం లేదని ఆయన అన్నారు, పోరాడితేనే హక్కులు సౌకర్యాలు వస్తాయని ఆయన అన్నారు.



## గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా.....

### ఖాజీపేట సర్పంచి దొంతి యాదగిరిగౌడ్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్23:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఖాజీపేట సర్పంచిగా దొంతి యాదగిరిగౌడ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఆయనతోపాటు ఉప సర్పంచి గా మస్కూరి యాదమ్మ,వార్డు సభ్యులు బ్యాగరి అశోక్,ఎరుకలీ మహేష్ కుమార్, పల్లె మహేష్ గౌడ్,దూదేకుల శాయద బేగం,మస్కూరి రాజు, బోయినీ లలిత,సాకలి గణేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం సర్పంచి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనను సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.

## నూతన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామికి శు భాకాంక్షలు తెలియజేసిన జనగాం రజక సంఘం నాయకులు




**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 23( ప్రభాత సూర్య):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జనగాం ముత్యాలమ్మ రజక సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో జనగాం ముత్యాలమ్మ రజక సంఘం నాయకులు ఐతరాజు పెద్ద యాదయ్య, ఐతరాజు యాదయ్య , వీహెచ్పీ మండల ప్రెసిడెంట్ ఐతరాజు స్వామి, అమనగంటి తిరుమలేష్, ఐతరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.



**నూతన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామికి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట నాయకులు రావుల అంజయ్య**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 23( ప్రభాత సూర్య):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల అంజయ్య . అలాగే అబ్దుల్లాపూర్మెట్ గ్రామ వార్డ్ మెంబర్ కేతరాజు మంజుల నరసింహ, లింగోటం గ్రామంలో వార్డు మెంబర్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాసం రమేష్,నల్లపు దేవేందర్, రావుల ముత్యాలు, రావుల లింగస్వామి, కేతరాజు బాలకృష్ణ, శేఖర్, గ్యార సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చ్ లో క్రిస్మస్ శోభ



### ఘనంగా 'యూత్-క్రిస్మస్' వేడుకలు

**బాలానగర్, డిసెంబర్ 23 (తర్వాత సూర్య) :** యేసుక్రీస్తు జననం సందర్భంగా ప్రపంచమంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని, సనత్ నగర్ డివిజన్ ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యూత్-క్రిస్మస్' వేడుకలు సోమవారం సాయంత్రం అంబరాన్నంటాయి. చర్చ్ యూత్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు లిటిల్ బ్లెస్సింగ్ చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు ఏమ్.జె. పరంజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై వాక్యోపదేశం చేశారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆయన ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ స్ఫూర్తిని, యేసుక్రీస్తు నిస్వార్థమైన ప్రేమ సందేశాన్ని వివరిస్తూ సభలో పాల్గొన్న వారందరికీ అమూల్యమైన సందేశాన్ని అందించారు. యూత్ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, క్విజ్ పోటీలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ థీమ్తో యవ్వనస్థులు సమైక్యంగా ప్రత్యేక క్రిస్మస్ గీతాలను ఆలపిం చి, ఆకర్షణీయమైన నృత్యాలు చేశారు. ఈ ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరిం చాయి. ఈ సందర్భంగా చర్చ్ సభ్యులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రిస్మస్ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు రేవ్.ఎర్ర శ్రీనివాస్, రేవ్. ఏమ్.జె. క్లెమెంట్, యూత్ ఛైర్మెన్ సానిల్, సభ్యులు బన్నీ, అనిల్, జెస్సీ, స్టెల్లా, వసుంధర, అనురాధ, జెస్సికా, షారన్, రెచల్, క్రిస్సీ, ఉదయ్, రత్నం, సుమాంజలి, జయంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 21వ వర్ధంతి..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 21 వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..దేశ ఆర్థిక రాజకీయ పరివర్తనకు కీలకమైన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని, భారత అభివృద్ధికి బలమైన పునాది వేసిన మహానేత పీవీ నరసింహారావు అని కొనియాడారు.ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ప్రపంచ పటంపై నిలిపిన ఘనత పీవీ దేనని వారి దూరదృష్టి, సంస్కరణాత్మక ఆలోచనలు నేటికీ దేశానికి మార్గదర్శకమని తెలిపారు. పీవీ నాయకత్వం, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, మన్నేపల్లిసాంబశివరావు,వెంకట్రావు,రాజన్,కట్ల శేఖర్,సయ్యద్ గౌస్, అశోక్,కావూరి ప్రసాద్,శేఖర్ ముదిరాజ్, లక్ష్మణ్, గంగల గణేష్, సుదర్శన్, ముజీబ్, వాసు, శ్రీనివాస్ ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

### రైతు నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి ని సన్మానించిన డిగంబర్

మంథని: రైతు లేనిదే రాజ్యం లేదని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెజ్జంకి డిగంబర్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో మంథని పట్టణానికి చెందిన రైతు నాయకుడు ,ఉత్తమ రైతు మూల పురుషోత్తం రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెజ్జంకి డిగంబర్ మాట్లాడుతూ రైతులను గౌరవించడం మన అందరి బాధ్యత అని అన్నం పెట్టే అన్నదాతలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.రైతులకు సెలవు అనేది ఉండదని, ఒకవేళ రైతులు సెలవులు తీసుకున్నట్లయితే మనమంతా ఉపవాసం ఉండవలసిందేనన్నారు. అన్నదాతలకు అందరం అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న ఓదాల సర్పంచ్ నాగుల శారద, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగుల రాజయ్య , చిన్న ఓదాల వార్డ్ సభ్యులు, కార్యకర్తలు ముత్యాల స్వరూప ,రాజేష్, మోత్కు అశోక్, మిట్ట రాజు, ముత్యాల లక్ష్మయ్య, లింగాల మల్లేష్, విజయ్ కుమార్, సిద్ధి శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గొర్లకు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసిన సర్పంచ్ విజయలక్ష్మి లింగస్వామి





**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 23( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గొర్లకు, మేకలకు నట్టల నివారణ మందు పశు వైద్య అధికారి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,అందె యాదయ్య, పల్లె గోపాల్ రెడ్డి, ఎండి రహీం షరీఫ్, గునిగంటి రాజు గౌడ్, కడారి శంకరయ్య, అబ్బు, సాదిక్, ఎడ్ల నరసింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.



## నస్తీపూర్ మహిళా సంఘం క్యాలండర్ ఆవిష్కరణ..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్23:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామ మహిళ సంఘం క్యాలండర్ ను మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని ,గ్రామీణాభివృద్ధి అధికారి చేతులమీదుగా క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఎ పిడి జ్యోతి మాట్లాడుతూ మహిళా సంఘం భవననిర్మాణంకోసం గ్రామపంచాయతీ తీర్మానం చేసి స్తలం ఇస్తే మహిళా భవన నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు ఉపాధి హామీ పథకం ద్వారా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ప్రమీల,ఉప సర్పంచి మహేందర్,అడిషనల్ పీడీ సూర్య రావు,కార్యదర్శి మౌనిక,కోశాధికారి అక్షయ, ఏ పి ఎం రాజ శేఖర్, సి సి లు,సావిత్రి,మహేష్, వి వో ఏ ప్రవీణ్,మాజీ అధ్యక్షురాలు సువర్ణ,సుజాత, ఫీల్డ్ స్టంట్ సాయిలు,గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షులు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో ముత్యాల శ్రీజకు ప్రథమ బహుమతి



**చౌటుప్పల్. డిసెంబర్ 23. ప్రభాత సూర్య :** యాదాద్రి జిల్లా స్థాయిలో నిర్వహించిన "బాల వైజ్ఞానిక ప్రదర్శన" 2025-26 పోటీలు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల వలిగొండలో డిసెంబర్ 22,23 తేదీలలో నిర్వహించారు .ఈ పోటీలలో జూనియర్ విభాగంలో చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ కు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని ముత్యాల శ్రీజ " సుస్థిర వ్యవసాయం" అనే అంశంలో విశేష ప్రతిభ ను కనబరిచి ప్రథమ బహుమతి పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ తెలిపారు. ప్రథమ బహుమతిని యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ తన చేతులు మీదుగా విద్యార్థిని ముత్యాల శ్రీజకు అందజేశారు. ప్రథమ బహుమతి పొందిన ముత్యాల శ్రీజను, తీర్చిదిద్దిన సైన్సు ఉపాధ్యాయులు కె.ఆర్. మాధవరెడ్డి,అరుణ లను ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.


## అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో



గట్టుపల్ ప్రభాత సూర్య డిసెంబర్:23గట్టుపల్ మండలం లోని ఎమ్మార్వో కే రాములకి వినతి పత్రం అందించిన అఖిలభారత రైతు కూలి సంఘం నాయకులు బలం యాదయ్య మాట్లాడుతూ.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంజి నరేగా ను రద్దుపరిచి దాన్ని స్థానంలో 2025 డిసెంబర్ 18న అర్ధరాత్రి వేళ పార్లమెంటులో విశృత చర్యలకు.తావివ్వకుండా విపక్షాల నిరసనల మధ్య ఆ ప్రజాస్వామికంగా బిల్లును తీసుకురావడం చొచనీయమైనది ఈ బిల్లులోని అంశాలు గ్రామీణ ఉపాధిని రద్దు చేసే విధంగా ఉన్నాయి నరేగాను రద్దు చేయడం దీనికి అనుబంధంగా ఉన్న పథకాలు నిబంధనలు మార్గదర్శకాలు రద్దు అవుతాయి ఇది కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత పథకముగా కేంద్రం చేతిలో ఉంటుంది గ్రామసభల రాష్ట్రాల ప్రాముఖ్యతను తగ్గిస్తూ ఆర్థిక భారాన్ని మోపుతూ తమ ఇష్టానుసారముగా వ్యవహరించే.విధంగా ఉంది అంతిమంగా ఉపాధి హామీని రద్దు పరిచే దిశగా ప్రమాదం ఉన్నందున ఈ బిల్లును తక్షణం.ఉపసహాంనించుకోవాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ గట్టుప్పల మండలం కార్యవర్గం వ్యతిరేకిస్తున్నది మీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపాలని మనవి చేయుచున్నాము ఈ కార్యక్రమంలో.అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నాయకులు వల్లూరు మల్లేష్ కుండే సత్యనారాయణ గడ్డం నరసింహ చిలివేరు.వెంకటేశం పెద్దగోని యాదయ్య పెద్దగాని బిక్షం కాస యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ వై నాయకుడు గడగోట్టి మధు యాదవ్

**చౌటుప్పల్, డిసెంబర్ 23( ప్రభాత సూర్య ):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన గుండెబోయిన శిరీష ఇస్తారి యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు గడగోట్టి మధు యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, లక్ష్మయ్య, ఐలయ్య, శ్రీశైలం, మహేష్ ,బుద్దేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తుంది : కేటీఆర్



**నల్గొండ- డిసెంబర్ 23 ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్పంచుల అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడారు నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సాగునీటి శాఖా మంత్రికి నీళ్లపై కనీస అవగాహన లేదని, ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు "నేను ప్రిపేర్ అయి రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తాను" అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రిని ఉద్దేశించి "వాటర్ లో నీళ్లు" అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వారు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హుంకరిస్తున్నారని, అబద్ధాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వీరికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ గర్జిస్తుంటే, దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే, మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. డీపీఆర్ పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగానికి కృష్ణా జలాల్లో న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని కేటీఆర్ ప్రకటించారు. సాగునీటి అంశంపై కేసీఆర్ గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం తడబడుతోందని, ప్రజల దృష్టిని మళ్లించడానికి బెదిరింపులకు దిగుతోందని ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ గర్జిస్తే సమాధానం లేదు సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ గారు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని కేటీఆర్ మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తి చేస్తే, మిగిలిన 10 శాతం పనులను ఈ ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారు. దానికి సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కెసిఆర్ పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారు" అని దుయ్యబట్టారు. దమ్ముంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి . కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలు చేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని కేటీఆర్ విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ధ్వజం ఎత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి ఎన్నికలకు వెళ్లకుండా, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.రైతు బంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ఈ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్ గారిపై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.దమ్ముంటే సహకార ఎన్నికలు పెట్టాలి" అని నల్లగొండ వేదికగా కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సమ్మేళనంలో మాజీ మంత్రి మరియు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహ రెడ్డి, మాలే శరణ్య రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆదరించారు అభివృద్ధి చేసి చూపిస్తా..





## రెడ్డి ఖానాపూర్ సర్పంచ్ మొల్లిగారి జైపాల్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్23:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం పండగలా జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి ఖానాపూర్ గ్రామ సర్పంచిగా మొల్లిగారి జైపాల్,ఉప సర్పంచిగా మహేష్ యాదవ్, ఆయా వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం సర్పంచి జైపాల్ మాట్లాడుతూ రెడ్డి ఖానాపూర్ గ్రామ సర్పంచిగా తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటినుండి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.గ్రామంలో పెన్షన్ రానివారిని గుర్తించి వారికి పెన్షన్లు ఇప్పించే విధంగా చూస్తా అన్నారు. గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇండ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుండి పేదలకు అందే ప్రతి పథకాన్ని గ్రామానికి వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. మహిళలకు రావాల్సిన పథకాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంజూరయ్యేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలందరూ నన్ను ఆదరించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించారు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు.

## చోటా,వేలంగణి గ్లోబల్ స్కూల్ లో క్రిస్టమస్ వేడుకలు



**చౌటుప్పల్.డిసెంబర్ 23. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చోట, వెలంగణి పాఠశాలల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంతాక్లాజ్, మేరీమాత వేషధారణలో పలువురిని అలరింపజేశారు. విద్యార్థుల నృత్యాలు, గానాలు, నాటిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రిన్సిపల్ క్రాంతి కుమార్ క్రిస్మస్ గొప్పతనాన్ని వివరించి విద్యార్థులకు చాక్లెట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణి, మౌనిక,శ్రీలత, నీరజ, సహస్ర, ప్రజ్ఞ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కోతులపురం గ్రామంలో నూతనంగా కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలనీ వీడీసీ తీర్మాణం...

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 23( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కోతులపురం గ్రామంలో మహిళలు వృద్ధులు కూరగాయల కొనుగోలుకి వేరే ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది. కాబట్టి వారి ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని వీడీసీ కమిటీ ప్రతి సోమవారం సాయంత్రం ఊరిలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది కాబట్టి కోతులపురం, అల్లందేవిచెరువు, చిమిర్యాల, చింతలగూడెం, గుడిమల్కాపురం రైతులు ప్రజలు కోతులపురం గ్రామం మార్కెట్ లోనే అమ్మకాలు కొనుగోలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీడీసీ కమిటీ సభ్యులు నకిరేకంటి సందీప్,వెంకటయ్య, కొమురయ్య,సుధాకర్, సత్తయ్య, జంగయ్య, అమిత్, సహదేవ,సిద్ధు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయారిటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి:డిఆర్ఓ పద్మజారాణి






## రుణాల లక్ష్యాల సాధనపై సమీక్ష

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 23 :** సంక్షేమ, ప్రయారిటి రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను బ్యాంకులు తప్పనిసరిగా సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి బ్యాంకర్లకు సూచించారు.డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం ఎం.వి. కృష్ణ తేజ, డీసీసీబీ బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నర్సింగ్ రావు, సంక్షేమ శాఖల అధికారులు, డీఆర్డీఏ, డీఐసీ, తదితర శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల నియంత్రణాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్డీఎం నర్సింగ్ రావు సాధించిన రుణ లక్ష్యాన్ని వివరించారు.సెప్టెంబర్ 2025 నాటికి పంట రుణాలు రూ.1509.73 కోట్లు (86.29%), మొత్తం వ్యవసాయ రుణాలు రూ.2681.34 కోట్లు (78.67%), ప్రయారిటీ రంగ రుణాలు రూ.4715.43 కోట్లు (89.15%), మొత్తం అడ్వాన్సులు రూ.10676.28 కోట్లు (91.09%) అందించినట్టు ఎల్ డీ ఎం.వెల్లడించారు.విద్యా రుణాలు, గృహ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు తదితర అన్ని రంగాల వారీగా లక్ష్యాలు, సాధించిన పురోగతిని బ్యాంకు నియంత్రణాధికారులతో క్షుప్తంగా చర్చించారు.పద్మజా రాణి మాట్లాడుతూ,ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాలో ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్యాల సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆర్బీఐ ఏజీఎం లక్ష్మి శ్రావ్య మాట్లాడుతూ,వ్యవసాయం, ఎంఎస్ఎంఈ (ముద్ర)తో సహా అన్ని ప్రయారిటీ రంగాల్లో రుణాల మంజూరును మరింత పెంచాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకులకు కేటాయించిన గ్రామాలలో జనసురక్ష పథకాలైన పిఎంజెడివై , పిఎంజేజెబివై , పిఎంఎస్బివై, అటల్ పింఛన్ యోజనలలో నమోదు ప్రక్రియను నిరంతరం కొనసాగించి, ఎక్కువ మంది లబ్ధిదారులను చేర్చాలని తెలిపారు.అదేవిధంగా రీ-కెవైసీ ( రీ- కేవైసీ), ఆపరేటివ్ ఖాతాలు అంశాలపై కస్టమర్లకు అవగాహన కల్పించాలని, అలాగే కస్టమర్లు, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ చేయని ఖాతాలను తక్షణమే క్లియర్ చేయాలని అన్ని బ్యాంకులకు సూచించారు.నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ మాట్లాడుతూ, వ్యవసాయ మౌలిక వసతుల రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ), పశుపోషణ, మత్స్యకార రుణాలు వంటి రంగాల్లో అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును పెంచాలని బ్యాంకర్లకు సూచించారు.

# గురుకుల పాఠశాలకు ప్రవేశ పరీక్ష సద్వినియోగం చేసుకోండి

### సంగారెడ్డి జిల్లా సమన్వయ అధికారి జి. కల్పన



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 23 :** తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో 2026%-%27 విద్యా సంవత్సరానికి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల విద్యాలయాలలో ప్రవేశాల కోసం సామూహిక ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతోంది.5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం విద్యార్థులు జనవరి 21లోపు దరఖాస్తు చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా సమన్వయ అధికారి ( డి సి ఓ ) జి. కల్పన తెలిపారు. గురుకుల ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 22న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ గురుకుల విద్యాలయాలు విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, భోజనం, వస్త్రాలు, పుస్తకాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు జేఈఈ , ఎన్ఈఈటీ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని గురుకుల పాఠశాలలు బాలుర గురుకుల పాఠశాలలు. టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ హత్నూర, సింగూర్, న్యాల్కల్, నల్ల వాగు, నారాయణఖేడ్ బాలికల గురుకుల పాఠశాలలు టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ చిట్కుల్, ఇస్నాపూర్, రంజోల్, రాయికోడ్, అందోల్ బాలికల గురుకుల పాఠశాలలు ఉన్నాయి.అర్హత గల అభ్యర్థులు దగ్గరలోని మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి.వివరాలకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .టీజీసెట్.సి జి జి .గవర్నమెంట్.ఇన్ సంప్రదించగలరు.అర్హులైన విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు, ప్రజలకు సంగారెడ్డి జిల్లా సమన్వయాధికారి కల్పన విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీ కేంద్రం నూతన భవనం నిర్మాణం చేయాలి...

### బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్ కైతాపురం జితేందర్....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లోని రంగారెడ్డి జిల్లా సీ.డి.పీ.ఓ జ్యోతి మంగళవారం నాడు హఫీజ్ పేట్ డివిజన్, సాయి నగర్ బస్తీ లోనీ అంగన్వాడీ కేంద్రం ఉన్న స్థలంలో ప్రహరీ గోడ తో నూతన భవనం నిర్మాణం చేయాలి అని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ.... సాయినగర్ బస్తీలో అంగన్వాడీ కేంద్రంను రంగారెడ్డి జిల్లా సీడీపీఓ జ్యోతి తప్పక సందర్శించి , కిర్బీ షీట్లతో రూమ్ ఏర్పాటు చేసి రూములో కరెంట్ వసతి లేక , బాత్రూం లేక , చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారు, మరియు అంగన్వాడీ కేంద్రం ముందర మస్కా కుంట చెరువు ఉండడం, ప్రహరీ గోడ లేక పోవడం ప్రమాదకరంగా మారిందని అక్కడ కనీస వసతులు లేక చాలా ఇబ్బందిగా ఉంటున్నారు,కావున అంగన్వాడీ కేంద్రం ఉన్న స్థలాన్ని ప్రభుత్వం ప్రహరీ గోడతో నూతన భవనం నిర్మించాలని, స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలి వారు కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్ , బీజేపీ నాయకులు కార్తీక్ , లోకేష్ , మరియు ఇతరులు పాల్గొన్నారు.



# శిల్పారామం లో ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేలా



మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ లోని చేనేత చీరలు ప్రత్యేకంగా మహిళలను ఆకట్టుకుంటున్నవి. పటోళ్లచీరలు, అజరాక్ అద్దకం చీరలు, పెన్ కలంకారీ చీరలు, కాశ్మీరీ చీరలు, బెంగాలీ కాటన్ , బందీని చీరలు, పోచంపల్లి, కోటం, బనారస్, చికెంకారి, జాంధానీ కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ మహిళలను ఆకట్టుకుంటున్నవి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నాడు గుజరాత్ నుండి విచ్చేసిన సిద్ధి దమల్ జానపద నృత్యం శ్రీ హనీఫ్ ముబ్బబుల్ మీయవ అలరించింది. శ్రీమతి పద్మ కళ్యాణ్ ఆధ్వర్యం లో శంభు కింకిణి డాన్స్ ఫెస్టివల్ రెండవ రోజు అస్సాం నుండి విచ్చేసిన డాక్టర్ మోనిష దేవి గోస్వామి తన శిష్య బృందం చే సత్రియా నృత్య ప్రదర్శన అలరించింది. శ్రీమతి దీప నారాయణన్ శశిధరన్ బృందం ఆధ్యాత్మ రామాయణ కీర్తన నృత్య రూపకాన్ని ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి పద్మ కళ్యాణ్ కళాకారులను సత్కరించారు.



# శ్రీ పోచమ్మ అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### నాభిశిల (బొడ్డురాయి) ఘనంగా బోనాలు

### బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్

కూకట్ పల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సూర్య) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బొడ్డురాయి బోనాలు నిర్వహిస్తున్నట్టు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, అలంకార, కుంకుమ అర్చన, హారతి, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం దుర్గా హెూమం, సువాసిని పూజ, లలితా సహస్ర నామ పారాయణ, సామూహిక కుంకుమార్చన జరుగుతుందన్న అన్నారు. అనంతరం బొడ్డురాయి, బోనాలు జరిగిన అనంతరం అన్నదానం వితరణ జరిపారు. ఈ నేపథ్యంలో ఫతేనగర్ డివిజన్ ప్రజలు భక్తులు అందరు పూజలలో అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని స్థానిక నాయకుడు కంచి మహేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో కంచి స్వామి, కంచి పాండు, మహేష్, కంచి దినేష్, కంచి ప్రశాంత్, మింటు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో తగ్గిన నేరాలు...


### 2025 వార్షిక నివేదికను వెల్లడించిన సిపి అవినాష్ మహంతి......





శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : గచ్చిబౌలిలో జరిగిన సైబరాబాద్ పోలీస్ వార్షిక ప్రెస్ మీట్%-%2025లో కమిషనర్ అవినాష్ మొహంతి సీనియర్ అధికారులతో కలిసి మాట్లాడారు. 2025లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మొత్తం కాగ్నిజబుల్ నేరాలు 2024లోని 37,689 కేసుల నుంచి 37,243కి తగ్గి 1.18 శాతం స్వల్ప తగ్గుదల నమోదైనట్లు వెల్లడించారు. మొత్తం నేరాల్లో సైబర్ నేరాలు ఇంకా అతిపెద్ద వర్గంగానే ఉన్నప్పటికీ, వాటి వాటా 2024లోని 32 శాతం నుంచి 21 శాతానికి గణనీయంగా తగ్గింది. సైబర్ నేరాల కేసులు 11,914 నుంచి 7,636కి పడిపోవడంతో పాటు ఆర్థిక నష్టం కూడా ?793.18 కోట్ల నుంచి ?404.61 కోట్లకు తగ్గిందన్నారు. పెరిగిన నిఘా, లక్షిత అమలు డ్రైవ్‌లు, సాంకేతికత వినియోగం, ప్రజల్లో అవగాహన, హెల్ప్‌లైన్ 1930కి సత్వర ఫిర్యాదులు ఇవ్వడం, బ్యాంకులు%-%డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో సమన్వయం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. అయితే ఆస్తి నేరాలు 12 శాతం నుంచి 15 శాతానికి, రోడ్డు ప్రమాదాలు 10 నుంచి 12 శాతానికి పెరిగాయని, మహిళలపై నేరాలు, దాడులు స్వల్పంగా పెరిగినట్లు పేర్కొన్నారు. గతేడాది నేరాలు దాదాపు 70 శాతం పెరగడం గణాంకాలను వక్రీకరించిందని, ప్రస్తుతం పరిస్థితి సాధారణీకరణ దిశగా వెళ్తోందని కమిషనర్ స్పష్టం చేశారు.

# ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు ఖమ్మం కవి బుక్క సత్యనారాయణ కు ఆహ్వానం



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి):** ప్రపంచ తెలుగు కవుల మహాసభలు విజయవాడలో డిసెంబర్ 27, 28 తారీకులలో ప్రధాన వేదిక తుమ్మలపల్లి కళాక్షేత్రం.రెండవ వేదిక పింగళి వెంకయ్య సమావేశ మందిరం కలెక్టరేట్.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)ఐదవ వేదిక విజయవాడ బుక్ ఫెస్టివల్ బిల్డింగ్.ఆరో వేదిక రామ్ మోహన్ గ్రంధాలయం లలో ఐదు వేదికలలో కవి సమ్మేళనలు జరుగుతాయని తెలిపినారు.అత్యంత వైభవంగా నిర్వహించే ప్రపంచ తెలుగు కవుల మహాసభలు పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ మహాసభలు జరుగుతాయని తెలిపినారు.ఈ ప్రపంచ తెలుగు కవుల మహాసభలు కవులు కళాకారుల ప్రోత్సాహం కొరకు ప్రపంచ తెలుగు కవుల మహాసభలు జరుపుకుంటూ ప్రపంచ కవితోత్సవం సాహిత్య సదస్సులు కళా ప్రదర్శనలు పుస్తకావిష్కరణలు తదితర సాహిత్య కార్యక్రమాల ద్వారా ప్రపంచ సాహిత్యం మరియు కళా రంగం చరిత్రలో ఇది రికార్డు కానుంది.ఈ బృహత్తర సాహితీ కళా పండుగలో మీరు భాగస్వాములు కాగలరని ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి రచయిత నంది అవార్డు గ్రహీత సామాజిక సేవకులు బుక్కా సత్యనారాయణకు ఆహ్వానం పంపారు.

# వికలాంగుల భూమిపై కన్నేస్తారా?

## న్యాయస్థానాల ఉత్తర్వులు బేఖాతరు.. అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరి

## మా భూమిలోకి మమ్మల్నే రానివ్వరా?.. వికలాంగుల కుటుంబం ఆవేదన

### ప్రజా ప్రతినిధుల మౌనం వెనుక మర్మమేమిటి?



**కూకట్‌పల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సూర్య):** మాది వికలాంగుల కుటుంబం.. న్యాయస్థానాల నుంచి రక్షణ ఉత్తర్వులు ఉన్నా మా భూమిలోకి మమ్మల్నే రానివ్వడం లేదు. స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా కనీసం స్పందించడం లేదు. మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్న కాలనీవాసుల దౌర్జన్యం నుంచి మాకు రక్షణ కల్పించండి అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ, ఆల్విన్ కాలనీ డివిజన్ తులసీనగర్‌లోని సర్వే నంబర్ 325, 326, 333, 34, 35 పరిధిలో ఉన్న సుమారు 1.20 గుంటల భూమికి సంబంధించి యజమాని మల్లమ్మ సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. తమ స్థలాన్ని ఇప్పటికే కొందరు అక్రమంగా ఆక్రమించుకుని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, ప్రస్తుతం మిగిలి ఉన్న సుమారు 1500 గజాల ఖాళీ స్థలంలోకి వెళ్తుంటే స్థానికులు అడ్డుకుంటున్నారని వాపోయారు.

**కోర్టు ఆదేశాలున్నా.. పట్టించుకోరా?**

తమ భూమికి సంబంధించి హైకోర్టుతో పాటు, జిల్లా సివిల్ కోర్టు నుంచి తమకు అనుకూలంగా 'ఇంజాక్షన్ ఆర్డర్' ఉందని బాధితులు తెలిపారు. ఈ వ్యవహారంలో 22 మందిపై కేసులు కూడా వేశామని పేర్కొన్నారు. స్థలాన్ని సర్వే చేసి చూపించాలని కోర్టు జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించినా.. క్షేత్రస్థాయిలో అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. కోర్టు ఉత్తర్వులను సైతం ఖాతరు చేయని అధికారుల తీరుపై బాధితులు మండిపడుతున్నారు.

**తప్పుడు రిజిస్ట్రేషన్లతో కుట్రలు**

లక్ష్మీనరసింహస్వామి వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో కొందరు కాలనీవాసులు కుమ్మక్కై తమ భూమిని కాజేయడానికి చూస్తున్నారని మల్లమ్మ ఆరోపించారు. సర్వే నంబర్ 325/ఏ లో ఉన్న తమ భూమిని.. '325/ఈ' పేరుతో పద్మ అనే మహిళ ద్వారా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రజా ప్రతినిధుల చిత్తశుద్ధి ఏది?**

గత ఏడాది కాలంగా ఓ వికలాంగుల కుటుంబం తమ న్యాయమైన హక్కు కోసం పోరాడుతుంటే.. స్థానిక ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓట్లు అడిగేటప్పుడు కనిపించే సామాజిక బాధ్యత, వికలాంగులకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు కనిపించడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు. సమస్యను దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం, అక్రమార్కులకు వత్తాసు పలికేలా మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనాతా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. తమ భూమిని తమకు అప్పగించాలని, దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ వికలాంగుల కుటుంబం వేడుకుంటోంది.

# ఇందిరమ్మ క్యాంటీన్లలో రూ.5 రూపాయల కే రుచికరమైన టిఫిన్

పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.....



మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ మియాపూర్ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లో 5.రూపాయలకే ఆల్పాహారం పథకం ను డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి , ఏ.ఎమ్.ఓ.ఎచ్. రవి కుమార్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ఇందిరమ్మ క్యాంటీన్లలో నేటి తో రుచికరమైన టిఫిన్ కూడా అందుబాటులోకి రానుంది అని, పేదవాడు ఉదయం పూట అర్థ ఆకలి తో ఉండకూడదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో ఆల్పాహారం పథకం ప్రవేశపెట్టడం జరిగినది. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఇడ్లీ, పూరీ, వడ, ఉప్మా, పొంగల్ వంటి టిఫిన్లను ప్రజలకు అందించనున్నారు అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని,ప్రభుత్వం పేదవాడి ఆకలి తీర్చడానికి ఉదయం పూట ఆల్పాహారం , మధ్యాహ్నం భోజనం కేవలం 5 రూపాయలకే చక్కటి రుచికరమైన టిఫిన్ మరియు బోజనం అందిస్తుంది అని తెలియచేసారు. ఈ చక్కటి అవకాశం ను చుట్టుపక్కల పరిసర ప్రాంత వాసులు, ప్రయాణికులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదలు ఆకలితో అలమటించొద్దనే ఏకైక ఉద్దేశంతో నగరంలో రాష్ట్ర ప్రభుత్వం మరి కొన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేశారని. రోజు భోజనాలను ఈ క్యాంటీన్ల ద్వారా పేదలు ఆకలి తీరుస్తాయి అని వీటిని సద్వినియోగ పర్చుకోవలని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు కార్యకర్తలు, కాలనీల వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత.....

**సందయ్య మెమోరియల్ ట్రస్ట్,ఆర్ కె వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేత...**

**పట్టుదలతో శ్రమించి చదివితేబి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు- కొండా విశ్వేశ్వర్ రెడ్డి.....**



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరా లుగా ఆర్ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థి ,విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఫౌండేషన్ చైర్మన్ రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అందజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగం గా మంగళవారం లింగంపల్లి జడ్. పి. హెచ్. ఎస్ హైస్కూల్, బాలికల పాఠశాలలో దాదాపు 400 మంది విద్యార్థిని ,విద్యార్థులకు పార్లమెంటు సభ్యులకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఎం.పీ.విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయరంగంలో ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందించిన బిక్షపతి యాదవ్ కుటుంబం విద్యారంగంలో కూడా వారికి తోచిన సహాయం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారని సదుద్దేశంతో ఈరోజు ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినంది ంచే విషయం అని తెలిపారు. అనుభవిజ్ఞులైన ఉపాధ్యా యులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు చేయించిన గైడ్స్ ని విద్యార్థిని విద్యార్థులు బాగా సద్వినియోగపరచుకుంటారని కోరుకుంటూ, భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు తీసుకొని ట్రస్టు సేవలు అందిస్తామని సమముఖంగా తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని ట్రస్ట్ యాజమాన్యం బిక్షపతి యాదవ్ రవికుమార్ యాదవ్ విద్యార్థిని ,విద్యార్థులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి,బల్వంత్ రెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి ,వసంత్ యాదవ్, ఎల్లేష్, రామరాజు, కేశవ్, మనోహర్, లక్ష్మణ్, కిషోర్ ,రాజు శెట్టి, శ్రీనివాస్ రెడ్డి ,రామ్ రెడ్డి, సునీల్ రెడ్డి, హనుమంతు నాయక్ ,గోపాల్ రావు, సీతారామరాజు, వెంకటేష్ ,నర్సింగ్ రావు ,రాజేష్ గౌడ్, గణేష్, జితేందర్, వినోద్ యాదవ్ ,సోమయ్య, బాబు , వీరు యాదవ్ ,రాము, శ్రీనివాస్, వేణు, అజయ్, పద్మ, విజయలక్ష్మి, జ్యోతి, లక్ష్మీ ,భాగ్యశ్రీ, మీనమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి ..

## షిర్డీ సాయి సేవా సమితి అధ్యక్షుడు అనిల్ కుమార్..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ కాళ్ళ పై తాము నిలబడాలని షిర్డీ సాయి సేవా సమితి ప్రెసిడెంట్ అనిల్ కుమార్ అన్నారు. అక్షయ శక్తి వెల్ ఫేర్ అసోసియేషన్, అక్షయ దాగా ఆధ్వర్యంలో బి హెచ్ ఇ ఎల్ టౌన్ షిప్ లోని షిర్డీ సాయి బాబా దేవాలయ ప్రాంగణంలో ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న వారు అదే పట్టుదలతో ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని సూచించారు. అక్షయ శక్తి సి ఈ ఓ. నారాయణ్ ఏబి అయ్యర్ మాట్లాడుతూ మహిళల సాధికారికత కోసం దేశ వ్యాప్తంగా 94 సెంటర్లలో 12 వేల మంది కి శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని, అందుకే ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నేర్చుకున్న విద్యను వృథా చేయకుండా తమ పక్కవారికి కూడా సహాయ పడాలని శిక్షకురాలు నాగమణి తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కలిపి 2030 వరకు ఒక మిలియన్ మంది కి శిక్షణనివ్వడానికి ప్రణాళికలు వేసుకున్నామన్నారు. ఇప్పటికీ రెండు బ్యాచ్ లు పూర్తయ్యాయని త్వరలోనే మూడో బ్యాచ్ మొదలు పెడతామన్నారు. ఒక్కో బ్యాచ్ కు 60 మంది ఉంటారని, ఎవరైనా నేర్చుకోవాలనుకుంటే రావొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాం రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, యువరాణి, రాజేష్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కందకాలను పరిశీలిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి






**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 23( ప్రభుత్వ సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మండల కేంద్రంలో ప్రధాన సమస్యగా ఉన్నటువంటి గ్రామానికి అనుకొని ఉన్న కందకం సమస్య ఈ కందకంలో గ్రామంలోని సగానికి పైగా డ్రైనేజీ మురికి నీరు,వ్యర్థాలు స్టోర్ అవుతున్నాయి. దీనివల్ల కందుకానికి ఆనుకుని ఉన్న చుట్టుపక్కల ఇల్ల ప్రజలు విషపూరితమైనటువంటి పాములు,దోమలు,వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ సమస్యను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, దీనికి శాశ్వత పరిష్కారం చేయిస్తానని హామీని ఇచ్చారు.మొదటగా దోమలు రాకుండా బ్లీచింగ్, ఫాగింగ్ చేయిస్తానని హామీని ఇచ్చారు. సర్పంచ్ హామీతో కాలనీవాసులు ప్రజలు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆటో డ్రైవర్లు ఉపాధ్యక్షులు దేవ్ రాజ్ జన్మదిన వేడుకలు...

**ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్....**

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్లు ఉపాధ్యక్షులు దేవ్ రాజ్ జన్మదిన సందర్భంగా సహచర యూనియన్ సభ్యులతో కలిసి మసీద్ బండ లోని స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ కు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. విచ్చేసిన కార్మికులకు భోజనం ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు ఆటో సంఘాల నాయకులు,ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితా సవరణ,మ్యాపింగ్ సమర్థవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల: జగిత్యాల జిల్లా నియోజకవర్గ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను నూతన ఓటర్ జాబితాలలో జనవరి 13 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్.వి ఎల్ ఆర్ గార్డెన్ లో జగిత్యాల నియోజకవర్గం ఓటర్ జాబితా మ్యాపింగ్ అవగాహన సదస్సులో పాల్గొని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రాబోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎలక్టర్ మ్యాపింగ్‌ను సమర్థవంతంగా చేపట్టాలని, ఓటరు జాబితాల్లో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను జాగ్రత్తగా గుర్తించి సరిచేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అంత్యంత ప్రధాన్యతగా పరిగణించాలని, నిర్దేశిత గడువు లోగా అన్ని దశలను పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా బ్లర్ ఫోటోలు ఉన్న ఓటరు ఎంట్రీలు, ఒకే వ్యక్తికి సంబంధించిన సమానమైన వివరాలతో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలను తప్పనిసరిగా పరిశీలించి సవరణలు చేపట్టాలని, బిఎల్ వో లకు, ఎమ్మార్వోలకు, డిటి లకు, సూపర్ వైజర్లకు ఓటరు జాబితా పూర్తిగా తప్పులు లేకుండా సమర్థవంతంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎమ్మార్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి...

### ఎంపీడీవో విశ్వమోహన్

తుగ్గలి: స్వామిత్వ సర్వేను నిర్వహించు అధికారులకు ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు సహకరించాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు. మంగళవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు,వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,గ్రామ సర్వేయర్లకు "స్వామిత్వ","గ్రామ పంచాయతీల స్వంత ఆదాయం వనరుల పెంపుదల"పై శిక్షణా కార్యక్రమంను ఎంపీడీవో విశ్వమోహన్ అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతి ప్రసాద్ లు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కె.విశ్వమోహన్ మాట్లాడుతూ తుగ్గలి మండలంలో అన్ని గ్రామాలలో గ్రామ కంఠంలో ఉన్నటువంటి ఇళ్లను కొలిచి ఇళ్లు యజమానులకు ఆస్తులకు సంబంధించిన కార్డులను మంజూరు చేయుటకు గురించి,ఏవిధంగా ఇళ్లను సర్వే చెయ్యాలో అధికారులకు తెలియజేశారు.స్వామిత్వ కార్యక్రమం ద్వారా ప్రాపర్టీ కార్డు మంజూరు అయితే ఆ ప్రాపర్టీ కార్డును బ్యాంకు లోన్లకు సైతం ఉపయోగించుకోవచ్చునని,భవిష్యత్తులో స్థలాల సమస్య,ఆక్రమణల సమస్య ఉండబోదని,విభాగాల వివాదాలు కూడా ఉండవని తెలియజేశారు.కావున జనవరి 2వతేదీ నుంచి ప్రారంభం కాబోయే "స్వామిత్వ" సర్వేను నిర్వహించే అధికారులకు ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు అందరూ సహకరించి ఈ కార్యక్రమం వేగంగా కొనసాగేందుకు సహకరించాలని ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవో పి.శ్రీహరి,మండల జిఎస్డబ్ల్యూఎస్ ఆఫీసర్ మారుతి ప్రసాద్ పేర్కొన్నారు.ఈ శిక్షణను పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ శివ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్,సర్వేయర్ సాయికుమార్ శిక్షణను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలకు ట్రాక్టర్ మంజూరు

### అధ్యాపకులకుఅందజేసిన ఎమ్మెల్యే



వనపర్తి: వనపర్తి జిల్లా కు సంబంధించిన బిఎస్సి అగ్రికల్చర్ పెద్దగూడెంలోని కళాశాలలో విద్యార్థుల సాంకేతిక విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్ను మంగళవారం వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కళాశాల అధ్యాపకులకు అందజేశారు.నాలుగు సంవత్సరాలుగా కొనసాగే అగ్రికల్చర్ బీఎస్సీ కోరుచు నందు పెద్దగూడెం కళాశాలలో 336 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని ఇందుకు సంబంధించి సాంకేతికపరమైన విద్యాభ్యాసం కోసం ట్రాక్టర్ ను ప్రభుత్వం కళాశాలకు మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు. మంజూరైన ఈ ట్రాక్టర్ ను ఎమ్మెల్యే మేఘారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి కి అందజేశారు.కార్యక్రమంలో డిసిఓ శ్రీవేణి, ఏటీపీ స్వాతి, టీచింగ్ ఫ్యాకల్టీ సంధ్య రెండవ, నాలుగవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీసులకు సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం





కరీంనగర్: నకిలీ నోట్ల గుర్తింపు, డిజిటల్ అరెస్ట్ వంటి అంశాలపై పోలీసులకు శిక్షణ. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్బిఐ, ఆధ్వర్యంలో మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర హాలు నందు ఈ-బిఏటి ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్, కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు మరియు నకిలీ నోట్ల గుర్తింపుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త కొత్త పద్ధతుల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధితులకు త్వరితగతిన న్యాయం చేయగలమని సూచించారు. ఈ సదస్సులో క్రింది అంశాలపై కూలంకషంగా వివరించారు. సైబర్ మోసాలు: ఇటీవల సంచలనం సృష్టిస్తున్న డిజిటల్ అరెస్ట్, లాటరీ స్కామ్‌లు మరియు అనుమానాస్పద లింక్‌ల ద్వారా జరుగుతున్న నేరాలు. సురక్షిత లావాదేవీలు: యూపీఐ, ఎన్ఇఎఫ్ టి,ఆర్ టి జిఎస్ మరియు ఎల్ ఎంపిఎస్ వంటి సేవలను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా యూపీఐ పిన్ భద్రత గురించి వివరించారు.

# కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందిగా...నీళ్ళు అడగొచ్చు

## షాప్ లో ఇవ్వడానికి చేతకాదు.. కానీ యాప్ లో యూరియా ఇస్తారంటా: నిరంజన్ రెడ్డి



వనపర్తి: వనపర్తి జిల్లా ఆత్మకూరు లో జూరాల ప్రాజెక్ట్ యాసంగి నీటి విడుదల అంశం పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణ నది ప్రవహించేదే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా. సరైన సమయంలో ప్రాజెక్ట్ లు కట్టకపోవడం వల్లే పాలమూరు జిల్లా కు ఈ దుస్థితి. నిజాం కాలంలో ఉన్నటువంటి ప్రాజెక్టు లను ఉమ్మడి ఏపీ లో రద్దు చేశారు. బచావత్ ట్రిబ్యునల్ ద్వారా జూరాల కు నీటి కేటాయింపు జరిగింది. ఆరున్నర టీఎంసి లు మాత్రమే జూరాలలో ఉంటాయని అన్నారు.లక్ష పదివేల ఎకరాలకు నీళ్ల ఇవ్వడానికి ముప్పై మూడు ఏళ్ళు పట్టింది. పూర్తిస్థాయి నీళ్ల నింపకుండా గేట్ లు తెరిచి పెట్టేవాళ్ళు. కర్ణాటక రాష్ట్రంలో పరిహారం ఇవ్వకుండా నాలుగేళ్లు ఆపారు. తొమ్మిది టీ ఏం సి లు వాడుకోలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉంది. యాసంగికి క్రాప్ హాలీడే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జూరాల కింద సొంత ఆయకట్టుకు నీళ్ల ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది.. ఇంత భారీ వర్షాలు కురిసిన సాగునీళ్ల వాడుకోవడం లో అవగాహన లేదు. కాంగ్రెస్ మంత్రులు బుద్ధి లేని మాటలు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు రోజుకి అవసరమైన నీళ్ళు రెండు టీ ఏం సి లు. జూరాల ను భారీ ఎత్తిపోతల కు రిసోర్స్ గా వాడలేమని అన్నారు. ఇది చాలాసార్లు చెప్పినం అయినా అర్థం కావట్లేదు. శ్రీశైలం లో అట్టడుగున నీళ్ళు వాడుకునే విధంగా ఏపీ ప్రాజెక్టు లు నిర్మాణం చేపట్టింది. మనం అక్కడి నుండి నీళ్ళు తీసుకుంటాం అంటే వద్దు అంటారు. పాలమూరు ప్రాజెక్టు కోసం 27,100 ఎకరాలు భూసేకరణ చేశాం . రెండేళ్ల నుండి ప్రాజెక్టు పనులు పడావు పెట్టారు. 145 మెగావాట్ల సామర్థ్యం ఉన్న పంప్ లను ఏర్పాటు చేశాం. కొడంగల్ నారాయణ పేట కు పాలమూరు రంగారెడ్డి నుండే నీళ్ల పోతాయి..తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు కి నీళ్ల పోతాయి.. అంతకంటే ఎక్కువ ఖర్చుతో కొడంగల్ నారాయణ పేట కు నీళ్ళు తీసుకెళ్తా అంటాడు. బీఆర్ఎస్ ఉన్నపుడు క్రాప్ హాలీడే పెట్టకుండా నీళ్ళు ఎట్లా ఇచ్చినం. కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందిగా...నీళ్ళు అడగొచ్చు కదా? రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. పాలనకు హాలీడే తీసుకోండి.. మీది పనికిమాలిన పాలన .. షాప్ లో ఇవ్వడానికి చేతకాదు.. కానీ యాప్ లో యూరియా ఇస్తాడట.. నది పై ప్రాంతాలు ఎండిపోయిన....కింద ప్రాంతాలు బాగుండాలని చెప్పిన ఆంధ్రా పాలకులు.. అదే నిజం అన్నట్లు పాలించిన మహా పురుషులు ఆంధ్రా పాలకులు. కల్వకుర్తి పంపులు రెండు వందల ఇరవై రోజులు నడిచాయి. జూరాల మీద పాలమూరు రంగారెడ్డి పెట్టాలన్న ఆలోచన మూర?మైనది. ఎవరన్న అది మాట్లాడితే బుద్ధి లేని మాటలు. ఆధారరహితంగా,పూర్తి భిన్నంగా మాట్లాడిన వారిని ఏమనాలి . ఏపీ కి 512 టి ఎం సి ,తెలంగాణ కు 299 టీ ఏం సి తాత్కాలిక ఏర్పాటు. ఏడాది కాలం కోసం ఇచ్చిన వెసులుబాటు. ఇవి ఉనికిలో ఉన్నాయి.. ఎవరు ఒప్పుకున్నది కాదు. అధిత్యనాథ్ దాస్ ఏపీ నుండి నీటి వాటా పై సంతకం చేశారు. ఎస్ కే జోషి తెలంగాణ నుండి సంతకం చేశారు. కేసీఆర్ మరణ శాసనం చేశారని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. సీఎం రేవంత్ కి సలహాదారుగా పెట్టుకున్న అధిత్యనాథ్ దాస్ పెట్టిన సంతకం. ఆయన్ను అడగండి... ప్రెస్ మీట్ పెట్టి చెప్పించండని అన్నారు.ఎందుకు సంతకం చేశారో ఆయన్ను అడిగితే చెప్తాడు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి. సముద్రంలో కలిసే నీళ్ళు మనకు రావాలని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేశారు. జూరాల 19 టీ ఏం సి నుండి తొమ్మిది కి ఎందుకు వచ్చిందో కాంగ్రెస్ నాయకులకు తెలుసు. మక్తల్ లో రెండు లక్షల ఎకరాలకు బీమా నుండి నీళ్ళు వస్తున్నాయి.. ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచుతున్నారు. జిల్లా కేంద్రం మొత్తం ఖాళీ చేయాలనుకుంటున్నారు. నీళ్ళు ఆపాల్సింది పోయి.. చెక్ డ్యాం లు కూల్చివేస్తున్నారు. సాగు, తాగు నీళ్ల అందించి ఈ ప్రాంతం కరువు తీర్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి సోయి లేదు...ఇరిగేషన్ మంత్రికి సబ్జెక్ట్ లేదు.. ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీస అవగాహన లేదు. మంత్రులు హెలికాప్టర్ వేసుకొని వస్తె కూడా జూరాల లో నాలుగు వందల మెజారిటీతో బీ ఆర్ ఎస్ గెలిచినం. కొడంగల్ కి పైప్ లైన్ ద్వారా నీళ్ల తీసుకొని పోతాం అంటే ఊరుకునేది లేదు.. మా నీళ్ళు తీసుకుపోతే నర్వ, ఆత్మకూరు,అమరచింత ఎడారి గా మారుతుంది.

## అసెంబ్లీకి వెళ్లకపోతే రేవంత్‌కు కేసీఆర్ చిక్కినట్లే



హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం, డీపీఆర్ వెనక్కి, 40 టీఎంసీల లేఖ..ఇలా చాలా అంశాలను కేసీఆర్ రాజకీయ అంశాలుగా మార్చారు. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీపై వేసిన రాళ్లే. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వాటిని ఎదుర్కోవడానికి రెడీ అయింది. ఆయనకు కౌంటర్ గా పెట్టిన ప్రెస్‌మీట్‌లు, చిట్‌చాట్‌లు అన్నీ రాజకీయం. కానీ అసెంబ్లీలో చర్చించి. అసలు తప్పెవరిదో తేల్చడం మాత్రం. ప్రజలతో ముడిపడిన రాజకీయం. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇదే అంశంపై సవాల్ చేశారు. జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడుతున్నారు. కేసీఆర్ వచ్చి చెప్పుకోవాల్సింది చెప్పుకోవచ్చని సవాల్ చేశారు. కేసీఆర్ వచ్చినా రాకపోయినా రేవంత్ తన గేమ్ ఆడతారు. బీఆర్ఎస్ నేతలు బయట ఎన్ని కబుర్లు చెప్పినా అవి వ్యాలిడ్ అయ్యే అవకాశాలు ఉండవు. చిచ్చు రాజేసింది కేసీఆరే: నీళ్లను నిప్పులుగా మార్చి రాజకీయంగా పండగ చేసుకుందామని కేసీఆర్ రెండేళ్ల తర్వాత తన పాత ఆయుధంతో బరిలోకి వచ్చారు. ఆయన ఇప్పుడు దాన్ని పట్టుకుని నిలబడి కొట్లాడాల్సిందే. ఎందుకంటే ఆయన చిచ్చు పెట్టేశారు. ఇప్పుడు దానికి ఎవరు కారణం..ఎవరి వల్ల నష్టం, ఎవరు నిర్లక్ష్యం చేశారు అన్నది రెండు పార్టీలు తేల్చుకోవాలి. ఇంకా చెప్పాలంటే కేసీఆర్, రేవంతే తేల్చుకోవాలి. ఇప్పుడు కేసీఆర్ తాను చెప్పాలనుకున్నది మైక్ ముందు మాత్రమే చెబుతాను. అసెంబ్లీకి మాత్రం రాను అంటే ప్రజలు కూడా వ్యతిరేకంగా స్పందిస్తారు. ఎందుకంటే ఈ అంశంపై ఆరోపణలు చేసింది కేసీఆర్. వాటిని అసెంబ్లీలో ప్రజల ముందు పెట్టాల్సింది కూడా ఆయనే. నిజమని నిరూపించాల్సింది కూడా ఆయనే.. కేసీఆర్ అసెంబ్లీకి హాజరుపై స్పష్టత లేదు. ప్రెస్మీట్ తర్వాత ఓ జర్నలిస్టు అసెంబ్లీకి వెళ్తారా అని అడిగితే..ధ్యాంక్యూ అని చెప్పి వెళ్లిపోయారు. నిజంగా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎదుర్కొంటా తోలు వలుస్తా అని ఆయన చెప్పినట్లయితే ఓ రేంజ్ పోరాటాన్ని అందరూ ఎక్స్‌పెక్ట్ చేసేవారు.

## ఒక్క క్లిక్ తో రైతుల సమస్యలకు పరిష్కారం

హైదరాబాద్, డిసెంబర్ 23: రాష్ట్రంలో భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందికి తీసుకువస్తూ, వాటిని భూభారతి పోర్టల్‌తో అనుసంధానం చేస్తున్నట్లు తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఆధునీకరించిన ఈ నూతన వ్యవస్థను వచ్చే ఏడాది జనవరి నెలలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. నాంపల్లిలోని భూ పరిపాలన ప్రధాన కార్యాలయాన్ని మంత్రి పొంగులేటి సోమవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ప్రభుత్వ కార్యాలయాలు కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఆధునిక హంగులతో ఉండాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో తాను మళ్లీ తనిఖీ చేసే సమయానికి ఆఫీసులో స్పష్టమైన మార్పు కనిపించాలని హెచ్చరించారు. అలాగే, ప్రతి విభాగంపై వరుస సమీక్షలు నిర్వహిస్తామని, అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారుభూభారతి పోర్టల్‌లో విప్లవాత్మక మార్పులు.. ఒక్క క్లిక్‌తో రైతులకు పూర్తి భూ సమాచారందశాబ్దాల క్రితం ప్రభుత్వం సేకరించిన భూములు ఇప్పటికీ రికార్డుల్లో ప్రైవేటు వ్యక్తుల పేరిటే ఉండటంపై మంత్రి సీరియస్ అయ్యారు. వెంటనే భూ రికార్డులను సవరించాలని, అసైన్డ్ మరియు భూదాన్ భూములపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.





## రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్: కలెక్టరేట్ లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి, గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు.

## మధురానగర్ నూతన సర్పంచ్ కు ఆర్యవైశ్య నాయకుల సత్కారం

చొప్పదండి ని.వ. (గంగాధర మండలం) డిసెంబర్ 23: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘనవిజయం సాధించి నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన వేముల భాస్కర్ కు మధురానగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో సత్కారం చేసారు. ఈ సత్కార కార్యక్రమంలో మధురానగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడకండి సంతోష్, ప్రధాన కార్యదర్శి నాళ్ళ రామ్, ఉపాధ్యక్షులు రేగురి అభిలాష్, బొడ్ల లక్ష్మీకాంతం,ముఖ్య సలహాదారుడు నలుమాచు హరికిషన్(రిపోర్టర్), బిక్కుమల్ల నాగరాజు, కోశాధికారి బొడ్ల శ్రీనివాస్, సభ్యులు గుండ సందీప్(మహేశ్వర మెడికల్ షాప్ మధురానగర్ చౌరస్తా), మధురానగర్ ఆర్యవైశ్య సబ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీయే అధికారి నివాసాలపై ఏసీబీ దాడులు

సికింద్రాబాద్: మహబూబ్ నగర్ అదనపు రవాణా కమిషనర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. అదనపు రవాణా కమిషనర్ కిషన్ నాయక్ ఇంట్లో సోదాలు జరిగాయి. బోయిన్ పల్లి లోని ఆర్ఆర్ నగర్ లో కిషన్ నాయక్ నివాసం వుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల విషయంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. హైదరాబాద్, మహబూబ్ నగర్,రంగారెడ్డి తో పాటు 12 చోట్ల సోదాలు ఏసీబీ అధికారులు నిర్వహించారు. కిషన్ నాయక్ తో పాటు మరో నలుగురు అధికారుల ఇళ్లలో సోదాలు జరిగాయి.

## ఆర్గానిక్ ఐస్ క్రీమ్ ను ప్రారంభించిన నటుడు అలి

**హైదరాబాద్:** చిన్నతనం నుంచి తనకు ఐస్క్రీమ్ అంటే చాలా ఇష్టమని, తనతల్లి సీతాఫల్ ఐస్క్రీమ్ అమితంగా ఇష్టపడుతుందని టాలీవుడ్ సినీనటుడు అలీ తెలిపారు. నగరంలోని చందానగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్గానిక్ స్టోర్ ను అలీ ప్రారంభించారు. ప్రస్తుత తరం ఐస్క్రీమ్స్ విభిన్న రకాలు అందుబాటులోకి వస్తుండటం నచ్చిందని, తనకు ఉలవపాడు మామిడిపండు ఐస్క్రీమ్ రుచి బాగుందని, దేశంలోనే మొట్టమొదటి ఏకైక ఆర్గానిక్ క్రీమరీగా ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు సుహాస్ ను ప్రశంసించారు. కేవలం ఒక్క రూపాయికే ఒక గ్రాము ఐస్క్రీమ్ అందిస్తున్నామని సుహాస్ తెలిపారు.

## విద్యార్థులతో విద్యార్థిని కొట్టించిన టీచర్లు

**కుత్బుల్లాపూర్:** ఏడో తరగతి విద్యార్థిపై అదే స్కూల్లో చదువుతున్న విద్యార్థులతో దాడి చేయించిన సంఘటన పేట్బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కొంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో శివరామకృష్ణ కుమారుడు సూర్య 7వ తరగతి చదువుతు న్నాడు. అతన్ని విద్యార్థులు పార్కు చేసిన సైకిళ్ల వద్దకు వెళ్లి చూసి రమ్మని ఉపాధ్యాయుడు మధు చెప్పడంతో చూసొచ్చాడు. అయితే సూర్య సైకిళ్ల వద్దకు వెళ్లి వస్తున్నాడని మరో ఉపాధ్యాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, దుండిగల్ మండల ఎంఈవో కృష్ణ వద్దకు తీసుకెళ్లాడు. ఆయన ఆగ్రహించి 10వ తరగతి విద్యా ర్థులను పిలిచి బాలుడి వీపుపై కొట్టాలని ఆదేశించారు. దీంతో వారు రెచ్చిపోయి కర్రతో విపరీతంగా దాడి చేశారు. ఈ విషయం బయట చెబితే పాఠశాల నుంచి టీసీ ఇచ్చి పంపిస్తానని హెచ్ఎం బెదిరించాడు. దెబ్బలు తట్టుకోలేక సూర్య రాత్రి నీరసంగా ఉండటంతో తల్లిదం డ్రులు గుర్తించి ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. ఈ విషయమై పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కృష్ణను సంప్రదించగా తానే విద్యార్థులను పిలిపించి కొట్టుమని చెప్పా నని, కానీ అంత పెద్దగా కొడతారని అనుకోలేదని ప్రిన్సిపాల్ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చాడు.

## హిందూవులందరూ బీజేపీ కి ఓటెయ్యాలి

హైదరాబాద్: రాబోవు జిహెచ్ఎంసి ఎన్నికల్లో ప్రతి హిందువు బిజెపికి ఓటు వేసి భారతీయ జనతా పార్టీ మేయర్ పదవి కైసం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి సీనియర్ నేత చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు. సాయి రామ్ నగర్ కాలనీ కాలనీ వాసులతో కలిసి పలు అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు.. అభివృద్ధి పనులలో భాగంగా పలు కాలనీలో కాలనీ వాసులతో కలిసి పర్యటించారు . బిఆర్ఎస్ మరియు అధికార కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎం తో కుమ్మక్కయ్యా అన్నారు. కాంగ్రెస్కు ఓటు వేసిన బిఆర్ఎస్ కు ఓటు వేసిన ఎంఐఎంకు వేసినట్లే అని మధుసూదన్ రెడ్డి తెలిపారు చంపాపేట్ డివిజన్లో అత్యధికంగా అభివృద్ధి పనులు చేపట్టింది తానే అని రాబోవు ఎన్నికల్లో కూడా బిజెపికే పట్టం కట్టాలని వంగా మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది

**క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలు**

**అన్ని మతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**క్రైస్తవ క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

మంథని: యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పవని ఆయన బోధనలు అందరూ అనుసరించదగినవని, క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు బాబు మాట్లాడుతూ అన్ని మతాల వారి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పరమత సహనం పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శాంతి, జాలి, కరుణ, దయ, ప్రేమ త్యాగం వంటి పదాలకు నిదర్శనం క్రీస్తు అని ఆయన తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగ జరుపుకోవాలని ఆయన సూచించారు. యేసు క్రీస్తు జన్మ పవిత్రమైనదని, క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయారాజు, కలువల శామ్యూల్, సంఘ పెద్దలు ఎంకె జోసఫ్, రామగిరి కుమార్, అందె రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్ల తర్వాత బిఆర్ఎస్‌లో క్రమశిక్షణ పునరుద్ధరణ యత్నం..

## మేటిచందాపురంలో కొత్త కమిటీతో రాజకీయ ప్రక్షాళన





మర్రిగూడ, ప్రభాత సూర్య : మర్రిగూడ మండలం ఇందుర్తి మేటిచందాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన తాజా పరిణామాలు, గ్రామస్థాయి రాజకీయాల్లో కీలక మలుపుగా మారాయి. మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామశాఖ కన్వీనర్‌గా ఎన్నిక నిర్వహించి, సిలివేరు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం ద్వారా పార్టీ ఒక స్పష్టమైన రాజకీయ సంకేతాన్ని పంపినట్టుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించారన్న ఆరోపణలతో గ్రామశాఖ అధ్యక్షుడు అయితగోని అశోక్ గౌడ్, చెరుకు లింగం గౌడ్ లను సస్పెండ్ చేయడం పార్టీ అంతర్గత రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ సస్పెన్షన్లతో గ్రామశాఖలో ఏర్పడిన ఖాళీని వెంటనే భర్తీ చేయడం ద్వారా, పార్టీ క్రమశిక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో అధిష్ఠానం స్పష్టం చేసినట్టుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామస్థాయిలో పార్టీ లైన్ దాటితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూపించడమే ఈ చర్యల వెనుక ఉన్న ఉద్దేశమని విశ్లేషణ వినిపిస్తుంది. కొత్త తాత్కాలిక కమిటీ ఏర్పాటు, సిలివేరు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం ద్వారా, గ్రామంలో బిఆర్ఎస్‌ను మళ్లీ సంఘటితం చేయాలన్న ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇటీవల చోటుచేసుకున్న అంతర్గత విభేదాలు, వర్గపోరును పక్కనపెట్టి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలన్న సందేశాన్ని ఈ సమావేశం ఇచ్చిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్రామస్థాయిలో పార్టీ ఐక్యతను పునరుద్ధరించడమే లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో నామపూర్ మాజీ ఎంపీటీసీ సరిత నగేష్, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏరుకొండ అబ్బయ్య, ఐతగోని యాదగిరి, అనంతల వెంకటేష్, ఐతగోని గణేష్, ఏరుకొండ లింగస్వామి, లపంగి బిక్షం, ఐతగోని రఘు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు గల్లి నర్సింహా, లపంగి సాయి, చేపూరి పావని, దొడ్డి యాదగిరి, ఏరుకొండ రామచంద్రం, మౌలాలి, హుసన్, చేపూరి సైదులు, స్వామి, మానుపాటి అంజయ్య, ఊరుపక్క శంకర్, గిరి యాదయ్య తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొనడం ద్వారా పార్టీకి ఇంకా బలమైన కేడర్ ఉందన్న విషయాన్ని చూపించే ప్రయత్నం జరిగిందన్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తంగా చూస్తే, ఇందుర్తి మేటిచందాపురం గ్రామశాఖలో జరిగిన ఈ మార్పులు కేవలం ఒక కమిటీ ఎన్నికగా మాత్రమే కాకుండా, బిఆర్ఎస్‌లో క్రమశిక్షణ, విధేయత, అధిష్ఠాన నిర్ణయాల ప్రాధాన్యాన్ని పునరుద్ఘాటించే రాజకీయ చర్యగా భావించాల్సి ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. గ్రామస్థాయి నుంచే పార్టీని కట్టుదిట్టంగా నడిపించాలన్న ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయాలు రానున్న రోజుల్లో నియోజకవర్గ రాజకీయాలపై ప్రభావం చూపుతాయా లేదా అన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది.

# శివన్నగూడలో పాలనా దిశ మారుతోందా?

## తక్షణ చర్యలతో సర్పంచ్ రాపోలు యాదగిరి నేత పాలనపై విశ్లేషణ





**మర్రిగూడ, సూర్య:** శివన్నగూడ గ్రామంలో సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే రాపోలు యాదగిరి నేత తీసుకుంటున్న చర్యలు గ్రామ పాలనలో స్పష్టమైన మార్పును సూచిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామంలోని బొడ్రాయి సమీపంలో ఏర్పడిన నీటి సమస్యపై ఆయన చూపిన తక్షణ స్పందన స్థానిక పాలనలో అరుదుగా కనిపించే దృక్పథంగా గ్రామస్తులు భావిస్తున్నారు. సాధారణంగా గ్రామస్థాయిలో సమస్యలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం పరిపాటిగా మారిన ఈ రోజుల్లో, సమాచారం అందగానే సంఘటనా స్థలానికి స్వయంగా చేరుకొని పాడైన మోటార్‌ను ట్రాక్టర్ సహాయంతో బయటకు తీయించి మరమ్మతులకు ఆదేశించడం ద్వారా సర్పంచ్ పరిపాలనా చురుకుద నాన్ని ప్రదర్శించారు. ఇది కేవలం ఒక సమస్య పరిష్కారం కాకుండా, పాలనలో జవాబుదారితనానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇక మరోవైపు, గ్రామంలోని ఒకటో వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ఉదయం మార్నింగ్ వాక్ సందర్భంగా పరిశీలించడం కూడా ప్రజలతో నేరుగా మమేకమయ్యే పాలనకు సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. సమస్యలను కార్యాలయాల్లో కూర్చుని కాకుండా, ప్రజల మధ్యకు వెళ్లి గమనించడం ద్వారా ప్రజాప్రతినిధి బాధ్యతను సర్పంచ్ గుర్తు చేస్తున్నారని గ్రామస్థుల అభిప్రాయం. గత పాలకుల కాలంలో అభివృద్ధి పనులు నెమ్మదిగా సాగినట్లుగా గ్రామంలో చర్చ జరుగుతున్న తరుణంలో, ప్రస్తుతం తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు గ్రామాభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అంటున్నారు. అయితే ఈ ప్రారంభ ఉత్సాహం నిరంతరంగా కొనసాగితేనే అభివృద్ధి ఫలాలు పూర్తిస్థాయిలో కనిపిస్తాయని కొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, రాపోలు యాదగిరి నేత పాలన ప్రారంభ దశలోనే సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించడం, అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకోవడం శివన్నగూడ గ్రామానికి ఆశాజనక సంకేతంగా మారింది. ఈ విధమైన పాలనా విధానం కొనసాగితే గ్రామం మౌలిక వసతుల పరంగా గణనీయమైన మార్పును చూడవచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పివీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్: భారత రత్నా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 21 వ వర్ధంతి సందర్భంగా పీవీ జ్ఞానభూమి వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్,పీవీ కుటుంబ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ ,ఇతర ముఖ్య నేతలు నివాళు లు అర్పించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు ఆర్థిక సంస్కరణల వేత్త. ఆర్థిక అంశాల్లో భారతదేశం ఈరోజు నిలబడింది అంటే ఆయన చేసిన సంస్కరణలు నిదర్శనం. తెలంగాణ ముద్దు బిడ్డ మా హుస్నాబాద్ నియోజకవర్గ ముద్దు బిడ్డ పీవీ నరసింహారావు కి ఘన నివాళులు అర్పిస్తున్న. అయన చూపిన మార్గంలో వారి సంస్కరణలతో ప్రపంచ మాంద్యం వచ్చిన ,కరోనా లాంటి విపత్తు వచ్చిన దేశం బయటపడి స్వయంగా నిలదొక్కుకుని నిలబడింది అంటే ఆయన సంస్కరణలు స్పూర్తి. ఒక గ్రామీణ ప్రాంతంలో జన్మించి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా స్వయం కృషి తో నాయకత్వాన్ని ఒప్పించి మెప్పించి దేశ వ్యాప్తంగా గొప్ప నాయకుడిగా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రధాన మంత్రి వరకు ఎదిగిన వ్యక్తి..

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.